# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.13.02.2025.

## యన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ 1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు

నగరంలో కృష్ణా గుంటూరు ఎం.ఎల్.సి. ఎన్నికలు, సెంట్ మరియు ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో యన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా సజావుగా శాంతిభద్రతలు పరిరక్షించడానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు పోలీస్ కమీషనరేట్ పరిధిలో ది.**13.02.2025**వ తేదీ నుండి ది.**12.05.2025**వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్1861 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు లో ఉంటాయి.

నిషేధాజ్ఞలు అమలు ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధి లో ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు, నిరసన మరియు ధర్నా కార్యక్రమాలును పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదు. నిషేధాజ్ఞలు అతిక్రమించి నిర్వహించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును

* * *